# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 9 | అక్టోబర్ | 2023 | పేజీలు : 6




## బీఆర్ఎస్ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా యడ్లపల్లి



**కోదాడ,అక్టోబర్ 08మనం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా కోదాడ కు చెందిన సీనియర్ న్యాయవాది యడ్లపల్లి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ మేరకు కోదాడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.అదే విధంగా సహాయ అధికార ప్రతినిధులుగా సెగ్గెం వెంకటాచలం, షేక్ నాగుల్ పాషా లను నియమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని అధికార ప్రతినిధులు వివరించాలని కోరారు.అధికార ప్రతినిధిగా నియమితులైన యడ్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జున రావు,బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు చింతకుంట్ల రామిరెడ్డి,బీఆర్ఎస్ లీగల్ సెల్ సీనియర్,జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.తమకు అప్పగించిన బాధ్యతలను తప్పనిసరిగా నెరవేరుస్తామని తెలిపారు.

# కారు.. జోరు..!



- అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలలో బిజిబిజి
- ఎన్నికలు సమీపిస్తున్న వేళ గులాబి నేతల హడావుడి
- విపక్షాలకు తావివ్వకుండా చేసేందుకు విశ్వప్రయత్నాలు
- జిల్లాలో గత వారం రోజులుగా మంత్రి, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటనలు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణ పనులతో.. ప్రజలను ఆకర్షించే పనిలో నిమగ్నం
- రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ విడుదల సిద్ధం

**సూర్యాపేట అక్టోబర్ 08 మనం ప్రతినిధిః**

రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందన్న ఊహగానాల నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హడావుడికి సిద్ధమైంది..... ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఆయా నియోకవర్గాలలో ఎమ్మెల్యేలు సుడిగాలి పర్యాటన చేస్తున్నారు... ఎమ్మెల్యేల హడావుడిని చూస్తే ఎన్నికల వాతవరణాన్ని తలపిస్తుంది..... కోడ్ అమలులోకి రాకమూనుపే పనులను చక్కబెట్టుకోవాలనే లక్ష్యంగా గులాబి పార్టీ కార్యచరణ షురు చేసింది.... సిఎం కేసిఆర్ గత నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు ప్రారంభోత్సవాలు అదే విధంగా ఇటివల మంత్రి కేటిఆర్, ఇంద్రకరణ్‌రెడ్డి, తుంగతుర్తిలో హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌లు పర్యటించిన విషయం తెలిసిందే....... ఇందులో భాగంగా మంత్రి కేటిఆర్ జిల్లా కేంద్రంలో గృహ లక్ష్మీ, రెండు పడకల గదుల పత్రాలను లబ్ధిదారులకు అందించి, ప్రగతినివేధిక సభపేరుతో విపక్ష పార్టీలపై విమర్శలు గుప్పిస్తు ఎన్నికల ప్రచారానికి నాంది పలికారు.... వారం రోజుల నుండి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రూ. కోట్లు విలువైన పనులకు శంకుస్థాపనలకు శ్రీకారం చుడుతున్నారు..... అయితే ప్రజలకు వాటిపై నమ్మకం కలిగించేందుకు విశ్వప్రయాత్నాలే చేస్తున్నారు.... తాజాగా ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకంలో లబ్ధిదారులకు మంజురు పత్రాలు బతుకమ్మ చీరలపంపిణితో పాటు యువతకు క్రీడా సామాగ్రిని పంపిణి చేస్తు జనంలోకి చోచ్చుకుని పోయే విధంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు..... కాంగ్రెస్ బిజేపిల అభ్యర్థులు పోటీలో ఎవ రు ఉంటారో తెలికముందే బిఆర్ఎస్ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు...... దీంతో పాటు ప్రత్యర్థుల పార్టీలోని ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ఏలాంటి ఇబ్బందుల్లో ఉన్నారో పసిగట్టి వారిని

2లో

## బ్లూ మూన్ ఫర్నిచర్‌ను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 08 మనం న్యూస్ః**

జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూ మూన్ ఫర్నిచర్ షోరూం ను జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వ ఉద్యోగాల కొరకే ప్రయత్నించకుండా స్వశక్తితో యువత ఎదగాలని, వ్యాపారరంగంలో అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నాయకత్వంలో జిల్లా కేంద్రంగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రజా అవసరాలకు దూరప్రాంతాలకు వెళ్లే అవసరంలేకుండా జిల్లా కేంద్రంలోనే అన్ని వసతులతో పట్టణ వాసులుకే కాక, పరిసర ప్రాంత ప్రజలకు అన్ని వస్తువులు ఇక్కడే లభిస్తున్నాయని తెలిపారు. వ్యాపారం వృద్ధి చెందాలంటే వినియోగ దారుల మన్నన్నలు పొందాలని, నాణ్యమైన సరుకులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ, బిఆర్ఎస్ నాయకులు రమేష్, జ్యోతి కరుణాకర్, షోరూం నిర్వాహుడు షేక్ మహ్మద్‌లు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిని సన్మానించిన జెడ్పీటీసీ



**హుజూర్‌నగర్, అక్టోబర్8, మనంన్యూస్ః** మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగం సంపాదించిన ఉద్యోగులను సర్పంచ్ కీత జయంమ్మధనమూర్తిల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పిల్లుట్ల సాయి(జూనియర్ లైన్మెన్), చింతకుంట్ల మహేష్, పొట్ట సాయిలు (సివిల్ కానిస్టేబుల్), పాయిలి సాయి(టిఎస్ఎస్‌పీ), పిల్లుట్ల నవీన్( ఎక్సైజ్ కానిస్టేబుల్)లను సర్పంచ్ జయమ్మధనమూర్తితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని నిర్దేంచుకుని ఒక ప్రణాళికతో చదవడం వలన జీవితంలో మంచి ఉద్యోగాలను సంపాదించుకోడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకుంట్ల కల్పనలక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కస్తాల కోటమ్మరామయ్య, మల్లేపల్లి వీరబాబు, వార్డుమెంబర్ చింతకుంట్ల విజయరవి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కీత కృష్ణమోహన్, మండల రైతుసంఘం అధ్యక్షులు చింతకుంట్ల శ్రీనివాస్‌రావు, నాయకులు మల్లేపల్లి నర్సింహరావు, కీత సుధాకర్, శివాలయం కమిటీ చైర్మన్ అంకతి వెంకటేశ్వర్లు, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## హైద్రాబాద్‌లా మునుగోడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 08, మనం న్యూస్ :** హైద్రాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అలాగే మునుగోడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుట్టపాక గ్రామంలోని ఫంక్షన్ హాల్ నిర్వహించిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఉత్తర్వుల పంపిణి కార్యక్రమంలో అయన పాల్గోని మాట్లాడారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నిక తర్వాత ఉన్న సంవత్సరా కాలంలోనే ఇచ్చిన హామిలతో పాటు ఇవ్వని హామిలను ఆమలు చేసి ఈ నియోజక వర్గంలో రూ.550కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే తన ముఖ్య ఉద్దేశమని అందుకోసం రోజుకు 14గంటల పని చేస్తునానని తెలిపారు.రానున్న ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపేడుతామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా వున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఈ ప్రాంతానికి పట్టిన శనివదిలిందన్నారు.మండల వ్యాప్తంగా గృహలక్ష్మికోరకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో 498 మందికి ఉత్తర్వులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి బానుమతి వెంకటేశ్, పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిడివో రాములు, తహాసిల్దార్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శిలు, పాల్గోన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**హుజూర్‌నగర్,అక్టోబర్ 8,మనంన్యూస్:** మధ్యాహ్న భోజన కార్మికులు,ఆశవర్కర్ల సమ్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 30సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు,ఆశవర్కర్లు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్‌కే. యాకూబ్, ఉమా, భవాన, సైదమ్మ, సుజాత,



సైదమ్మ, భానుతులక్ష్మీ, జయమ్మ, నాగమణి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అరచాక పాలనను అంతం చేయాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 08 మనం న్యూస్:** రాష్ట్రంలో అరచాక పాలనను అంతం చేయాలని, బహుజనులే దానికి నాంది పలకాలని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్, 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని ఆమె నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సూర్యాపేటలోని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలంతా ఏకంకావాలని, రాబోయే ఎన్నికల్లో బహుజనుల అధికారం వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. సమాజంలో అణగారిన వర్గాలు శాసనాలు చేసే అధికారం రావాలని రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారని, బిఎస్పీ నుంచి వట్టె జానయ్య యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయనున్నారని, లక్ష మేజారీటితో ఆయనను గెలిపించుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని పార్టీ




కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలను బిఎస్పీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బద్దం ఆశోక్‌రెడ్డి, చాంద్ పాషా, సాంబశివగౌడ్, చెడుపంగు రవికూమార్, బీమయ్య, శ్రీను, వెంపటి నాగమణి, రాములు, వెంకన్న, అంబేద్కర్, ఉపేందర్, సరిత, నాగరాజు, హుస్సేన్, మధుసుధన్ తదితరులు పాల్గోన్నారు.

# కారు.... జోరు....!

**(మొదటిపేజీ తరువాయి)**

తమ పార్టీలోకి చేర్చుకునేందుకు వివిధ రూపాల్లో గాలం వేస్తున్నారు...... ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అధికారులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి సాధ్యాసద్యాలను పరిశీలిన చేస్తున్నారు.

**ముఖ్య మంత్రి కేసిఆర్ పట్టణాభివృద్ధికి ప్రకటించిన 150 కోట్ల నిధులపై కసరత్తు**

గత ఆగస్టు మాసంలో ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రగతి నివేధిన సభలో జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు అభివృద్ధి పనుల నిర్వాహణ కోసం రూ. 150 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే..... ఇందులో భాగంగా 4 మున్సిపాలిటీలకు రూ. 25 కోట్ల చోప్పున, సూర్యాపేటకు రూ. 50 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు సభలో ప్రకటించారు.... ఇటివల పురపాలిక మండలికి నిధుల విడుదల జీవో నెం: 450 రావడంతో, ఎమ్మెల్యేలు తమ పరిధిలో ఉన్న పెండింగ్ పనుల వివరాల నివేధికను అధికారులతో తెప్పించుకుని ఎన్నికల షెడ్యూల్ రాకముందుకే వార్డుల వారిగా నిధులు విడుదల చేసేందుకు నివేధికను తయారు చేస్తున్నట్లు సమాచారం.... అయితే ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేటాయించిన నిధులు అధికార ప్రతిపక్ష పార్టీలనే తేడాలేకుండా సమపాళ్లలో కేటాయించి అభివృద్ధి పూర్తి చేయాలని విపక్షాల పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కోరుతున్నార

# సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు



**గరిడేపల్లి,అక్టోబర్8,మనంన్యూస్:** తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం గరిడేపల్లి గ్రామప్రజలకు 52రకాల ఆరోగ్య పరీక్షలను సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి ఉచిత ఆరోగ్య, రక్త పరీక్షల వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సీఎస్‌సీ హెల్త్ జిల్లా అధ్యక్షులు తారక్, సీసీ శ్రీనివాస్, సిబ్బంది గణేష్, భరత్, రసూల్, రవి, నవీన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విధ్యార్థుల సమ్మేళనం



**తుంగతుర్తి అక్టోబర్ 08 మనం న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1982–83 నాటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలలో సూమారు 400 మంది విద్యార్థులు పాల్గోని గత నాటి స్మ ృతులను నెమరువేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనం, అందరు ఒక్క చోటకు చేరి ఎంతో ఉత్సహంగా ఆనందోత్సవాల నడుమ సంబురాలు జరుపుకున్నారు. ఆనాటి విద్యనేర్పిన గురువులు మల్లే కృష్ణమూర్తి, బీంరెడ్డి ఇంద్రసేనారెడ్డి, గడ్డెం శ్రీనివాస్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఓరుగంటి అంతయ్య, ఆకారపు రామయ్య, సత్యనారాయణ, సంతోష్‌లను పూలమాలలు వేసి బోకే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం యాకయ్య, శ్రీనివాస్, నరేందర్‌రావు, శోభన్‌బాబు, రమేష్, సోమయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఆత్మగౌరవ సభకు తరలివెళ్లిన ముదిరాజ్‌లు

**పెన్‌పహాడ్ అక్టోబర్ 08 మనం న్యూస్:** హైదారాబాద్‌లోని సికింద్రబాద్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు మండల కేంద్రం నుండి ఆదివారం ఆ సంఘం నాయకులు పలువురు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు బొమ్మకంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ముదిరాజ్‌లకు రాజకీయంగా అసెంబ్లీలలో టికెట్ ఇవ్వాలని గ్రామంలోఉన్న చెరువులన్ని ముదిరాజ్‌లకే కేటాయించాలని డిమాండ్ చేస్తు మత్స్యశాఖ సభ్యత్వం కల్పించి, కార్పోరేషన్ రుణాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభకు వెళ్లిన వారిలో బంటు కృష్ణ, నారాయణమ్మ, లింగయ్య, హుస్సేన్, నాగయ్య, గణేష్, రాము, మట్టయ్య, సోమమ్మ, పద్మ, గీత తదితరులు ఉన్నారు.

# మునుగోడు బంద్ విజయవంతం చేయాలి

**– సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు**

**మునుగోడు అక్టోబర్ 08(మనం న్యూస్) :** మునుగోడు గ్రామ ప్రజలకు వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి మనవి చేయునది ఏమనగా మన యొక్క మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే రెవెన్యూ డివిజన్ ఆఫీసును ప్రభుత్వము చండూరులో ఏర్పాటు చేయడం జరిగింది.చండూరులో సబ్ రిజిస్టర్ ఆఫీస్, పోలీస్ సర్కిల్ ఆఫీసు, ఎక్సైజ్ ఆఫీసు మున్సిపాలిటీ అదే విధంగా కాలేజీల తోపాటు ఎస్ టి ఓ ఆఫీసును ఏర్పాటు చేయడం జరిగింది. అనేక విధాలుగా చండూరు ను అభివృద్ధి చేసి మున్సిపాలిటీ చేసి సుమారు చండూరులో 80 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది.మునుగోడులో కనీసం మునుగోడు నుండి చండూరుకు బస్సు సౌకర్యం లేదు.చండూరులో రెవెన్యూ డివిజన్ ఆఫీసు ఏర్పాటు చేయడం చాలా బాధాకరం ప్రజలారా కనీసం ఒక మునుగోడుకు చెరువులు మరమ్మతుకు నోచుకోలేదు. జూనియర్,డిగ్రీ కళాశాల గాని కనీసం బీసీ హాస్టల్ బిల్డింగ్ గాని బాలికల, బాలుర గురుకుల పాఠశాల భవనాలు , పాఠశాలలు గాని మరియు సబ్ స్టేషన్ గాని గ్యాస్ గోదాం కానీ వ్యవసాయ రైతులకు అన్ని పంటలు కొనుటకు మార్కెట్ వనరులు లేవు.అంగన్వాడి సొంత బిల్డింగ్ గాని వ్యవసాయ రైతు గోదాములు లేవు. మండలంలో ఎక్కడ చూసినా సరిపడా రోడ్లు గాని కనీసం 80 శాతం డ్యామేజ్ అయిన మోరీలు అదేవిధంగా వీధుల వెంట మోరీలు నిర్మాణాలు లేక ప్రజలు అనారోగ్యాలతో చనిపోతున్నారు మన మండలంలో ఇంకా కొప్పెర గుడిసెలు మరియు మంచినీరు లేక కెమికల్ నీళ కొనుక్కొని తాగి ప్రజలు అనారోగ్యాలతో చనిపోవుచున్నారు.పత్తి కొనుగోలు కేంద్రాలు సక్రమంగా లేక రైతులను దళారులు దోచుకుంటుంటే ప్రభుత్వ నిర్లక్ష్యంతో అధికారులు ముడుపులతో కోట్లు గడిస్తున్నారు మునుగోడు మండలంలో అన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రేపు అనగా 9 /10/ 2023 సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేసి ఈ సర్కారు మెడలు వంచి మన హక్కులను సాధించుకోవాలి. మనము



ఇలాగే అనుకుంటే ఒక్కొక్కటి అన్ని ఖాళీ చేస్తారు దయచేసి ప్రజలారా అందరూ ఏకమై మన మునుగోడు హక్కులు సాధించుకునే వరకు పోరాడాలని కోరుతున్నాం.

డిమాండ్స్.

1) ఇంటర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి మునుగోడు మున్సిపాలిటీ చేయాలి.

# ఆత్మగౌరవ సభకుభారీగా బయలుదేరిన ముదిరాజులు

**-ప్రభుత్వం ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి**
**-ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కేశ బోయిన కొండలు**

**అడవిదేవులపల్లి,అక్టోబర్ 8....(మనం న్యూస్) :** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు అడవిదేవులపల్లి మండల లోని వివిధ గ్రామాల నుండి ముదిరాజులు భారీగా తరలి వెళ్లారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క టికెట్ కూడా తమ సామాజిక వర్గానికి కేటాయించకపోవడం తో తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, అడవిదేవులపల్లి గ్రామఉప సర్పంచ్ కేశబోయిన కొండలు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న ముదిరాజులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ కు చెందిన అభ్యర్థి ని వచ్చే ఎన్నికలో నిలబెడితే పార్టీలకతీతంగా గెలిపించుకుందామని అన్నారు.ముదిరాజులను అని వ ర్గాలుగా గుర్తించి ప్రతి పార్టీలో ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించాలని కోరారు. ముదిరాజుల సమస్యలు పరిష్కారం కోసం,హక్కుల కోసం సికింద్రాబాద్ లో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ముదిరాజులు ఇలాగే ఐక్యంగా ఉండాలని హక్కులు సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ,ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ తుమ్మల కొండలు, బొమ్మ కంటి కొండలు,పిల్లి శ్రీను, పెనబెల్లి రవి,చెవిటి సైదయ్య,కేశబోయిన వెంకటేశ్వర్లు,పూజల బాబా,తుమ్మల సైదయ్య, గువ్వల వెంకటేశ్వర్లు,పిల్లి సైదయ్య, పిల్లి చిరంజీవి,పూజల నరసింహారావు,పిల్లి పుల్లారావు,బిల్లకంటి ఆంజనేయులు,గొడుగు శంకర్,నల్లగొడుగు శంకర్,మర్రి శ్రీను, మర్రి వేణు,మరియు అధిక సంఖ్యలో ముదిరాజులు బయలుదేరి వెళ్లారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 1981-84 కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల బిఏ బ్యాచ్ అపూర్వ కలయిక**
**- నాలుగు దశాబ్దాల అనంతరం కలుసుకున్న మిత్రులు**

**కోదాడ,అక్టోబర్ 08మనం న్యూస్:** విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోసిన కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల 1981 –84 బ్యాచ్ బి ఏ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు.కళాశాల చదువు పూర్తి చేసుకుని నాలుగు దశాబ్దాలు అయిన తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్న ఆరు పదుల వయసు దాటిన మిత్రులందరూ కలుసుకొని ఆనంద సంబరాలు మునిగిపోయారు.కళాశాల నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు విద్యార్థి ఉద్యమాల్లో ఈ బ్యాచ్ ప్రత్యేక గుర్తింపు పొందినట్లుగా నేటికీ కళాశాల చరిత్ర చెబుతుంది.తొలుత ఆ బ్యాచ్ లో మృతి చెందిన గద్దం విద్యా సాగర్ రెడ్డి తోపాటు పలువురికి ఘనంగా నివాళులర్పించారు.ఉన్నత స్థానాల్లో ఉన్న విద్యార్థులను చూసి గురువులు గర్వంగా ప్రసంగించారు.తమకు విద్యా బుద్ధు లు నేర్పిన నాటిగురువులు శ్రీరామ శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు,మంత్రి ప్రగడ బరతారావు ,రంగారావు ప్రసన్నాంజనేయులు,అందే సత్యం,మేరీ కుట్టి జోసెఫ్ లను శాలువాలు ఘనంగా సత్కరించారు.ఈ కళాశాలలో చదువుకోవటం తమ అదృష్టమని గురువులు తమకు విద్యతోపాటు సంస్కారాన్ని కూడా నేర్పారని సమాజం పట్ల గురుతరమైన బాధ్యతను అవగతం చేశారని పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమయంలో పూర్వ విద్యార్థులు కే రమేష్,తుమ్మ ప్రసాదు,కెవి శశిధర్,కోనేరు శ్రీనివాసరావు,వక్కవంతుల నాగార్జున,యస్ రామిరెడ్డి ,పందిరి నాగిరెడ్డి, కోడూరు ... రాణి,విజయ,ఇందిరా,నరసింహారావు,రాఘవరావు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ మేకల రాజేందర్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 08(మనం న్యూస్) :** మునుగోడు మండలం కేంద్ర పరిధిలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ మేకల రాజేందర్ రెడ్డి ఆదివారం రోజున ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేక మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి: సర్పంచి శ్రీదేవి శ్రీనివాస్



**చింతపల్లి అక్టోబర్ 8(మనం న్యూస్):** గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ పేర్కొన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ శివారులోని ధర్మశాల నుంచి బైపాస్ రోడ్ కు వెళ్లే దారికి ఇరువైపులా కంప చెట్లు ఏపుగా పెరిగి ఉన్నాయి. ఈ మేరకు స్థానిక రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. జెసిబి, డోజర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు చేత చదారాన్ని తొలగించారు. గ్రామంలోని సమస్యలను విడతల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వారి వెంట రైతులు కంకణాల విష్ణువర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, చింతకాయల యాదయ్య, తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వీరేశంను కలిసిన మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్



**మునుగోడు అక్టోబర్ 08(మనం న్యూస్) :** మునుగోడు మండల పరిధిలోని కిష్టపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్ ఆదివారం రోజున నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు శాలువాతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్, గ్రామ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్ గౌడ్, మండల యూత్ నాయకులు నిరుడు శేఖర్, సురిగి స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా వాహనాల గుర్తింపు కార్డులకు పంపిణీ సమావేశంలో డిఎస్పి ప్రకాష్

## – సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకం

**కోదాడ,అక్టోబర్ 08మనం న్యూస్:** సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకమైనవని కోదాడ డిఎస్పి ప్రకాష్ అన్నారు. ఆదివారం కోదాడ మార్కెట్ కమిటీ అతిథి గృహంలో మీడియా వారి వాహనాల గుర్తింపు కార్డుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఎన్నికలు సమ్మెపిసునా తరుణంలో మీడియా బాధ్యతలు అత్యంత కీలకమైన అన్నారు ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. మీడియా వారి విధి నిర్వహణలో పోలీస్ వారి సహకారం ఉంటుందన్నారు. వాట్సాప్ గ్రూపులో శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే తప్పుడు సమాచారాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు మత్తు పదార్థాలు గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అక్రమంగా డబ్బు రవాణా తదితర అంశాలపై పోలీసు నిఘా పెంచామన్నారు ఇటువంటి కార్యకలాపాలపై మీడియా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ మాట్లాడుతూ మీడియా సేవలకు పోలీసుల సహకారం ఉండాలన్నారు సమాచార సేకరణకు వెళ్లే మీడియా ప్రతినిధులకు పోలీసుల ద్వారా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణలో పోలీస్ యంత్రాంగానికి మీడియా సహకారం అందిస్తామన్నారు అనంతరం డిఎస్పిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ,సీనియార్ జర్నలిస్టు పల్లా రామకృష్ణ,వెన్నబోయిన పూర్ణచంద్రరావు ,సైదులు,వెంకటనారాయణ,లక్ష్మణ్,సురేష్,భద్రం, వెంకన్న,శ్రీకాంత్,నాగరాజు,రాము,లక్ష్మీనారాయణ ,వాసు,గోపాల్,నజీర్,శ్రీహరి,రమేష్,గోపి,వేణు,సత్య రాజు,శేఖర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ నిధులతో సిసి రోడ్డుకి శంకుస్థాపన చేసిన మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్

**కోదాడ,అక్టోబర్ 08మనం న్యూస్:** ఉమ్మడి నల్గొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధులతో తమ్మర బండ పాలెంలో 3వ వార్డులో సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల రాధాకృష్ణలు పాల్గొని సీసీ రోడ్డుకి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎంపి ఉత్తమ కుమార్ రెడ్డి నిధులు నాలుగు లక్షల రూపాయలతో బండ పాలెం లోని మూడవ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం అభినందనీయమని వారు అన్నారు. ఈ మూడోవ వార్డులో ఎంపీ నిధులతో మరెన్నో డ్రైనేజీలు సిసి రోడ్లుకు అనుమతులు తీసుకొస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జానీ,షేక్ మౌలానా,షేక్ ఖాసిం,సామినేని వెంకటేశ్వర్లు,వెన్న బోయిన సురయ్య,దంతాల వెంకటేశ్వర్లు,వెన్నబోయిన వెంకటేశ్వర్లు,షేక్ జిన్ను,దంతాల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన

**చిట్యాల, అక్టోబర్08(మనం న్యూస్ ):** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటీసు అందజేసిన ప్రభుత్వ స్పందించి చర్చలకు పిలిచి సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. డిమాండ్లను పరిష్కారం చేయని పక్షంలో ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికులు పిలుపునివ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగన్ సర్కార్ అధికారం చేపట్టిన నుండి 21 వేల రూపాయలు మున్సిపల్ కార్మికులకు ఇస్తుందని. అప్పులో ఉన్న రాష్ట్రం 21 వేల రూపాయలు ఇస్తుంటే. ధనిక రాష్ట్రమని గొప్పలు చెప్పుకుంటున్న మన ముఖ్యమంత్రి 15,500 రూపాయలు ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతుంటే. కార్మికుల కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉందని వెంటనే సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పటం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. పండుగ సెలవులు, ఆదివారం సెలవులు అమలు చేయాలని, ప్రమాదాలలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. వారి స్థానాలలో ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్ సౌకర్యం, కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరోనాకాలంలో కాళ్లు కడిగిన నెత్తిన పోసుకున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కడుపు నిండక అర్ధ ఆకలితో చస్తున్న కార్మికుల కుటుంబాలను కాపాడుకోకపోవడం ఇది రాజకీయ డ్రామాలుగా అర్థం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య, నరసింహ, బాకీ అండాలు, జిట్ట మనమ్మ, జిట్ట వెంకన్న, బొడ్డు యాదయ్య, పోలే సైదులు, మేడి శోభ, పోకల ముత్తయ్య, మేడి శేఖర్, రుద్రవరం అండాలు, గోలి ధనలక్ష్మి, తదిపర్లు పాల్గొన్నారు.




# బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 08 (మనం న్యూస్):** చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఆదివారం నాడు బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకటరెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డగానీ నరసింహ, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,మిర్యాల నరేష్,సిరబోయిన కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరమహాసభకు తరలిన ముదిరాజ్‌లు



**త్రిపురారం, అక్టోబర్ 8 మనం న్యూస్:** ముదిరాజ్ ఆత్మగౌర మహా సభకిలి త్రిపురారం మండల నీలాయి గూడెం గ్రామం నుండి ఆదివారం హైదరాబాద్ లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరమహాసభకులి దాదాపుగా వందమందికి పైగా ఆత్మగౌరసభను విజయవంతం చేసేందుకు ముదిరాజుల ఐక్యతను చాటేందుకు ఒక్కటిగా కలిసి ముదిరాజు సోదరులు బయలుదేరారు. ఇట్టి కార్యక్రమంలో ఛాగంటి సత్యం, తూటిపల్లి అంజయ్య, తిరుపతయ్య,సైదులు,నాగయ్య,శ్రీను,రాజు,నర్సయ్య, ముదిరాజ్ కుల సభ్యులు అధిక సంఖ్యలో సభకు బయల్దేరారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పించాలి

**చిట్యాల, అక్టోబర్ 08(మనం న్యూస్ ):** విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాస విద్యను గురువులు నేర్పించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజ్ఞానంతో పాటు విద్యార్థులకు వినయం నేర్పించాలని అన్నారు. గురువు మనసు తల్లి హృదయం లాంటిదని పిల్లవాడికి తల్లి లాలించిన విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు. గురువు నేర్పిన పాఠం శ్రద్ధగా నేర్చుకున్న విద్యార్థి మంచి గురువుగా మారతాడని గురువు మార్గాన్ని శిష్యుడు ఆచరించాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సమాజాన్ని తీర్చిదిద్దే విద్యార్థులను నిర్మాణం చేసుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. ఆనందం దివ్యమైనదని ఆనందంగా ఉన్న వ్యక్తిలో ఆందోళనలు, సమస్యలు ఉండవని అన్నారు. శ్రమించే వ్యక్తి దేనినైనా సాధిస్తాడని శ్రమించే తత్వాన్ని విద్యార్థుల్లో నేర్పించాలని వెంకట్ రెడ్డి సూచించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పవిత్రమైనటువంటి గౌరవ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు అదృష్టవంతులని అన్నారు. విద్యార్థులను సత్ప్రవర్తన కలిగిన భావి పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ట్రస్మా అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్ అధ్యక్షత వహించగా జిల్లా శాఖ అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, మండల విద్యాధికారి నరసింహ, డివిజన్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, ఎండి ఫయాసుద్దీన్, నాయకులు పోలోజు నాగేందర్, నాయకులు ఎన్ ఎఫ్ సుందర్ రాజ్, గట్టు అలెగ్జాండర్ రెడ్డి, శంకర్, శ్రీధర్, జూలకంటి వేణు గోపాల్ రెడ్డి,గడ్డం విశ్వనాథ్, ఆనంద్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని 74 మంది ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.




# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

## – అంజయ్య నాయక్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**చింతపల్లి అక్టోబర్ 8(మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె 19వ రోజుకు చేరిన సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొని వారికి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్టు విధానము సమ్మెలో ధర్నాలు ఉండవని ప్రగాబాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం 18 వేల రూపాయలు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 19 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్టుగా ఉందన్నారు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వమే తీవ్రమైన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మాజీ రాష్ట్ర నాయకులు గోరేటి వెంకటయ్య తెలంగాణ ప్రజానాట్యమల్ని జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు ఏఐఎస్ఎఫ్ నాయకులు వట్టి కోటి శ్రీకాంత్ రఫీ వెంకటమ్మ సైదమ్మ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**వలిగొండ, అక్టోబర్ 8 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు బరిసెట్టి వెంకటేశం,మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో సుమారుగా 45 మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కుంభ అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాయకులు గరిసే రవి, పలుసం సతీష్, కొమ్మ రెడ్డి నరేష్ రెడ్డి, బోడ హరికృష్ణ, పులిపలుపుల రాములు, కొత్త జంగయ్య, నరసింహ, తోట గట్టయ్య, జక్కల కొమురయ్య, కొంతం వెంకటరెడ్డి, ఎలం నరసింహ, జక్కల ప్రభాకర్, రోశయ్య, నరసింహ, కంబాల ఎల్లయ్య, పురుగుల మల్లయ్య, మేడ బొయిన నరసింహ, యూత్ అధ్యక్షులు పోష బోయిన నరేష్, ఉపాధ్యక్షులు వల్లం నరేష్, జక్కల శివ, కంబాల ఎల్లయ్య, చిలుముల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, జక్కల నవీన్, శ్రీశైలం, శంకరయ్య, కొలగాని పెంటయ్య, తోట మహేష్, ఐలయ్య, కొత్త ఆనంద్, మంటిపల్లి గంగయ్య, మహేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పలువురిని పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల,అక్టోబర్ 08(మనం న్యూస్ ):** చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన ఆనగంటి నర్సింహ మరియు ఐతరాజు పార్వతమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య . అనంతరం గ్రామానికి చెందిన గంగ పురం నర్సింహ గౌడ్ రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



# మునుగోడు బీజేపీ అభ్యర్థిగానే రాజగోపాల్ రెడ్డి పోటీ

**మర్రిగూడ, అక్టోబర్ 08(మనం న్యూస్ ):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బిజెపి జాతీయ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి పార్టీ అభ్యర్థిగా నే పోటీ చెస్తారని మండల బిజెపి అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారాలు పూర్తిస్థాయిలో ఆ వాస్తవమని, వాటిని కండిస్తున్నమన్నారు. నాయకులు, కార్యకర్తలు. అభిమానులు. ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు.ఉప ఎన్నికల్లో నైతిక విజయం బిజెపి కె దక్కిందని రానున్న ఎన్నికల్లో కూడా మునుగోడులో బిజెపి విజయకేతనం ఎగరడం ఖాయమని దీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ జడ్పిటిసి మేతరి యాదయ్య, మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,సిలివేరు వెంకటేష్,బోయపల్లి శ్రీరాములు, జమ్ముల వెంకటేష్ గౌడ్,ఎలిమినేటి సత్తిరెడ్డి,మామిడి పరశురాం గౌడ్,గోపిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో ఘాతుకం

**నాగార్జునసాగర్ అక్టోబర్ 8 మనం న్యూస్:** మద్యం మత్తులో తోటి స్నేహితుడిని ఓ వ్యక్తి గొంతు కోసి పారిపోయిన ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సురభి సంపత్ తెలిపిన వివరాల ప్రకారం హిల్ కాలనీ, నాగార్జునసాగర్ కు చెందిన పుట్టపాక విష్ణువర్ధన్, ( 28 )నల్లగంతుల నితిన్ ఇద్దరూ స్నేహితులు. విష్ణు వర్ధన్ స్థానిక బుద్ధ వనములో కాంట్రాక్టు పద్ధతిలో సూపర్వైజర్ ఉద్యోగం చేస్తున్నాడని ఎప్పటిలాగే అతను విధి నిర్వహణలో ఉండగా నితిన్ అనే వ్యక్తి ఫోన్ చేసి విష్ణువర్ధన్ ని బయటికి రమ్మని పిలవగా అతను అక్కడికి వెళ్లేసరికి నితిన్ మద్యం తాగుతూ, తన గురించి చెడు ప్రచారం చేస్తున్నాడని మనసులో పెట్టుకోని గొడవ పెట్టుకోవడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగి మద్యం మత్తులో ఉన్న నితిన్ సహనం కోల్పోయి , తన దగ్గర ఉన్న బ్లేడు సహాయంతో విష్ణువర్ధన్ మెడపై కోసి పారిపోవడం జరిగిందని ఎస్సై తెలిపారు.ఇట్టి ఫిర్యాదు పై క్రైమ్ నెంబర్ 62/2023 ఐ పి సి సెక్షన్ 307 కింద కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై తెలిపారు.



# కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన మండల కాంగ్రెస్ కార్యకర్తలు



**మాడులపల్లి అక్టోబర్ 8 (మనం ప్రతినిధి ) :** నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలకు మాడుగులపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. వారిలో ధర్మపురం ఎంపీటీసీ కొత్త దశరథ, మాజీ సర్పంచ్ చింతరెడ్డి సైదిరెడ్డి, మాజీ డైరెక్టర్ చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లె లింగారెడ్డి, కోమటి నాగరాజు,శ్రీనివాసచారి, కాటేపల్లి సతీష్ , చెన్నయ్య , శంకర్, గనిపల్లి మోహన్,శేఖర్ రెడ్డి,సతీష్ రెడ్డి శ్రీనివాస్,కటకం సైదులు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు.

# మృతుని కుటుంబానికి ఎంపీ కోమటిరెడ్డి రూ.20 వేల సాయం

**నల్గొండు అక్టోబర్ 8 (మనం న్యూస్ ) :** నల్లగొండ పట్టణంలోని 8, 9 వార్డు పరిధిలోని అక్కలాయగూడెం జంగాల కాలనీలో చలిమండ్ల హనుమంతు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు రూ. 20 వేల సాయం చేశారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, 9వ వార్డ్ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, వజ్జ రమేష్ ఆదివారం మృతుడు హనుమంతు పార్థివదేహాన్ని సందర్శించి పూలమానులు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.20 వేల నగదును వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మామిడి కార్తీక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# అక్షర కళాభారతి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మహేష్ కు సన్మానం




**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 8 (మనం న్యూస్):** కూరెళ్ళ గ్రామములో యువకుడు మారుపాక మహేష్ కానిస్టేబుల్ గా ఎంపికైనందుకు కూరెళ్ళ గ్రామములోని అక్షర కళాభారతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూరెళ్ల సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, గ్రంధాలయం అధ్యక్షులు కూరెళ్ల రమేష్ మాదిగ మాట్లాడుతూ కూరెళ్ల గ్రామంలోని యువతి, యువకులు విద్య పట్ల శ్రద్ధ పెట్టి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరుతూ మహేష్ నీ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అందుకు గాను కూరెల్ల గ్రంధాలయంలో కూడా అన్ని పోటీ పరీక్షలకు పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని, యువతి యువకులు ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మయ్య, కార్యదర్శి కొమ్ము నరేష్, కోశాధికారి ఉప్పల నరసింహ, సహాయ కార్యదర్శి భాషబోయిన లింగం, గ్రామస్తులు, గ్రామ పెద్దలు సుధా గాని శ్రీహరి, మారుపాక వెంకటేష్, మద్రిపల్లి రాములు, నార్కట్ పల్లి రవి, ఉప్పల ఇస్తారి, నార్కట్ పల్లి మత్స్య గిరి, నార్కెట్ పల్లి సహదేవులు, కూరెళ్ళ మచ్చగిరి పాల్గొన్నారు.

# అమరజీవి చెర్క జగన్నాథం ఆశయాలను సాధిస్తాం :సిపిఎం



**వలిగొండ, అక్టోబర్ 8 (మనం న్యూస్):** గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాథం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ఆదివారం చెర్క జగన్నాథం 26 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చెర్క జగన్నాథం చిన్నతనంలోనే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం ద్వారా వామపక్ష భావాజాలానికి ఆకర్షితుడై గోకారం గ్రామంలో ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసేవాడని, ప్రధానంగా పేదలు వ్యవసాయ కార్మికులు, కూలీల సమస్యలపై గ్రామంలో ఉన్న భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేసేవారని అన్నారు. ఆ సమయంలోనే గోకారం గ్రామ సర్పంచ్ ప్రజలు అవకాశం కల్పిస్తే సర్పంచ్ గా గెలుపొంది నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న సందర్భంలో ఓర్వలేని భూస్వాములు నక్సలైట్లతో కుమ్మక్కై తప్పుడు ప్రచారం ద్వారా జగన్నాథంని చంపాలని అనేక కుట్రలు చేశారన్నారు. వలిగొండ మండల కేంద్రంలో మిట్ట మధ్యాహ్నం రెండు గంటలకు ఆయనను తుపాకులతో కాల్చి చంపారని ఆయనను చంపితే ఎర్ర జెండా లేకుండా పోతుందని అనేకమంది పేదల భూముల్ని ఆక్రమించుకోచ్చనే ఉద్దేశంతో భూస్వామ్య శక్తులు కుట్రలు చేసినా జగన్నాథం స్ఫూర్తితో సిపిఎం మరింత ముందుకు పోతుందన్నారు. ఆయన నిరంతరం పేదల పక్షాన నిలిచిన గొప్ప వ్యక్తని భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు యువత ముందుకు రావాలని ఆయన చూపిన మార్గంలో ఎర్రజెండాను చేతపట్టి ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్కురి రాంచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, పట్టణ నాయకులు కొంతం తిర్మల్ రెడ్డి, వేముల లక్ష్మయ్య, కవిడే కృష్ణ, మొగిలిపాక బొందయ్య, అజ్జు పాషా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించిన గూడూరు



**భువనగిరి, అక్టోబర్ 8(మనం న్యూస్):** గూడూరు నారాయణ రెడ్డి ఫౌ%శీ%డేషన్ సౌజన్యంతో పిఎస్ రెడ్డి అకాడమీ లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అయిన అభ్యర్థులతో సినీ నిర్మాత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గూడూరు నారాయణ రెడ్డి పి ఎస్ రెడ్డి అకాడమీ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విచ్చేసి వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రమ పట్టుదల కృషి నిరంతర సాధనతో విజయాన్ని సాధించవచ్చునని జీఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఎంపికైన విద్యార్థులు ఇదే క్రమశిక్షణ పట్టుదలతో విధులు నిర్వహించి భవిష్యత్తులో ఈ ప్రాంతానికి మీ గ్రామాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. 250 మంది నిరుద్యోగులకు అత్యున్నత స్థాయిలో గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించడం జరిగిందని తద్వారా ఇటీవల టిఎస్పిఎస్సి విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో భువనగిరి ప్రాంతం నుండి 79 మంది ఉద్యోగాలు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన యువతి యువకులకు ఉద్యోగాల కోసం నాణ్యమైన శిక్షణ తీసుకోవాలంటే హైదరాబాద్ వెళ్లి అక్కడ వసతి ఏర్పాటు చేసుకొని చదవాలంటే చాలా డబ్బులు అవసరమని వాళ్ళ బాధలను గ్రహించి ప్రతిభ ఉండి మంచి శిక్షణ తీసుకోలేని సామాన్యుల కోసం గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఏడాది పాటు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ ఉద్యోగాలకు అవసరమైన శారీరక శిక్షణతో పాటు మెయిన్స్ రాత పరీక్షల్లో విజయం సాధించాలని మంచి ఫ్యాకల్టీ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగం పొందేలా వారిని ప్రోత్సహించామని అన్నారు. తదనంతరం ప్రభుత్వ పోలీసు శాఖ లో ఉద్యోగ%శీ% పొందిన విద్యార్థులు గూడూరు నారాయణ రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ రెడ్డి అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అయిన వారు స్నేహ, దివ్య, ఉమా, మౌనిక, వేద వతి, మల్లీశ్వరి, శరణ్య, మౌనేష్, రవికుమార్, సలీం భాయ్, వేణు గోపాల్, మహేష్, రాకేష్, నరేందర్, మణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**చింతపల్లి అక్టోబర్ 8(మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ మాజీ మంత్రి సీఎల్పీ నేత కుందురు జానారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ ఆయన అనుచరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామం నుండి భారతీయ రాష్ట్ర సమితి మరియు భారతీయ జనతా పార్టీ నుండి బీర్ల అయిలయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దుంపల కిషన్ రెడ్డి, దయ్యాల శ్రీహరి మరియు బద్దిపడిగ మల్లా రెడ్డి పాల్గొన్నారు.

# వంటావార్పు కార్యక్రమంతో నిరసన తెలిపిన ఆశ వర్కర్లు



**భువనగిరి, అక్టోబర్ 8 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతి తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు వారాలకు పైగా చేస్తున్న సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు వంటా వార్పు చేసుకునే నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కారం చేయక పోవడం తమ ప్రభుత్వానికే సిగ్గుచేటు అని గ్రామాల్లో అన్ని తరగతుల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటున్న కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చెల్లించకుండా ఆర్తోషకాల పేరుతో వెట్టిచాకిరి చేయించు కోవడం రాష్ట్రంలో పరిపాలన పెట్టుబడిదారి విధానానికి నిదర్శనంగా కనబడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ నిర్ణయించాలని, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యల పరిష్కరించాలని, పార్టోషికం లేని పనులు ఆపాలని, సమ్మె చేస్తున్న సందర్భంలో సమయంలో అధికారుల వేధింపులు ఆపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటమ్మ, లలిత, నాయకులు జ్యోతి జిల్లాలో ఉన్న ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎస్సి కార్పొరేషన్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చెయ్యాలి



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా విస్మరిస్తూ దాదాపు 2017-18 నుండి 2020-21ఆర్థిక సంవత్సరం మధ్యలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా లోన్ లు ఇస్తామని తీసుకున్న దరఖాస్తుల స్టేటస్ ప్రస్తుతం కూడా ఆర్థిక శాఖ లో పెండింగ్ లో చూపివ్వడం విచారకరమ